భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం: కలెక్టర్ రాహుల్ రాజ్



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని , 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మెదక్ జిల్లా పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి బాలుర జూనియర్ పాఠశాల, కళాశాల మైదానం వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిగి ఉండాలని సూచించారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ప్రజాస్వామ్యములో 85 సంవత్సరాల నుంచి ఓటు హక్కు వినియోగించుకున్న ముగ్గురు సీనియర్ సిటిజన్లకు శాలువాలతో సన్మానం చేశారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొని అత్యుత్తమ ప్రతిమ కనబరిచిన వారికి సర్టిఫికేట్ లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, వ్యవసాయ అధికారి దేవకుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , ఇంటర్మీడియట్ అధికారి మాధవి, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు , ఎన్నికల అధికారి గఫార్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.